# వివాహ సంబంధములు, వివాహముల గురించి ముఖ్యమైన సూచనలు

☼

**అనువాదము**

హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్

☼

**ప్రచురణ**

నజారత్ ఇస్లాహ్ వ ఇర్షాద్ మర్కజియ్య

*(వివాహ సంబంధముల విభాగము)*

ఖాదియాన్, జిల్లా: గుర్దాస్‌పూర్, పంజాబ్

| | |
|---|---|
| Name of the Book (Urdu) | Rishta Nata wa Shādi Biyāh ke muta-alliq Zaroori Hidāyāt |
| Name of the Book (Telugu) | Vivaha sambandhamulu, Vivahamula Gurinchi Mukhyamina Suchanalu |
| Compiled | Office Rishta Nata Bharat |
| Translated in Telugu | Hafiz Syed Rasool Niyaz |
| Present Edition | 1st Edition/Aug-2018 |
| Quantity | 1000 |
| Printed at | Fazl-e-Umar Printing Press Qadian, Dist:Gurdaspur, Punjab-143516 |
| Published | Nazrazt Islah-O-Irshad Markaziyya Qadian, Dist:Gurdaspur, Punjab-143516 |

# విషయ సూచిక


| క్ర.సం. | విషయములు | పుట |
|---|---|---|
| 1 | తొలి పలుకులు | IV |
| 2 | వివాహ సంబంధములు,<br>వివాహముల గురించి ముఖ్యమైన సూచనలు | 1 |
| 3 | జమాఅత్‌లోనే వివాహము చేసుకోవాలను అదేశములు<br>ఇతరులతో వివాహము చేసుకోకూడదు | 2 |
| 4 | క్రొత్తగా బైఅత్ చేసిన యువతి, యువకుల గురించి<br>సూచనలు | 6 |
| 5 | కౌన్సెలింగ్ (సలహాల వేదిక) | 7 |
| 6 | ముఖ్యమైన సూచనలు | 8 |
| 7 | నికాహ్ ఫారమ్ (వివాహ పత్రమును)<br>జాగ్రత్తగా పూరించగలరు | 12 |
| 8 | ఇతర ముఖ్యమైన అంశములు-వివాహ సందర్భమున<br>దురాచారములను పాటించరాదు | 13 |
| 9 | గోరింటాకు ఆచారాము | 14 |
| 10 | వివాహము సందర్భమున వృత్తిపరమైన గాయకులు,<br>నటులను ఏర్పాటు చేయుట | 14 |
| 11 | జాతి | 15 |
| 12 | అందము - సత్ప్రవర్తనలు | 16 |
| 13 | విందు - వృథా ఖర్చు | 17 |
| 14 | దత్త పుత్రుని గురించి సూచనలు | 19 |
| 15 | వితంతువుల వివాహము | 19 |

# తొలి పలుకులు

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను గుర్తించి, వారిని విశ్వసించే అనుగ్రహము మనకు లభించుట వాస్తవానికి మనకు అల్లాహ్ తఆలా చేసిన ఒక గొప్ప ఉపకారము. నేడు ప్రపంచము అనేక దురాచారములు, అలవాట్ల చిక్కులో పడి నాశనమగుచున్న తరుణంలో వారు మనలను వాటి నుండి రక్షించిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనంతరం వారి ఖలీఫా (ఉత్తరాధికారు)ల మార్గదర్శనము జమాఅత్‌నకు లభించుచున్నది. నేడు వారి ఐదవ ఖలీఫా సయ్యద్నా హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ బోధన, సంస్కరణల పరంగా అడుగడుగున జమాఅత్‌నకు మార్గదర్శనము అందించుచున్నారు.

ఇస్లామీయ బోధనల ప్రకారము పవిత్ర, శాంతియుత జీవితము గడుపుటకు, పుణ్య, పావన సంతానము కొనసాగుటకు వివాహము తప్పనిసరి. సంసార జీవితములో పురుషుడు తమ బాధ్యతలన్నిటిని సరియైన రీతిలో నిర్వహించుట అనివార్యము. వాస్తవానికి వివాహ సంబంధ విషయములు అతి సున్నితమైనవి. శాసనపు నియమములను విస్మరించినచో అనన్య సమస్యలు ఏర్పడతాయి. తద్వారా సంసార జీవితములో శాంతి అదృశ్యమగును. ఇందుకు చాలా ఉదాహరణలు నేడు సమాజములో కనిపించును. ఈ సమస్యలను ఎదుర్కొంటున్న వారికి సరియైన మార్గదర్శనము లభించినచో ఆనందములు మరల వారి తలుపులను తట్టును. మనకు వర్తమాన ఖలీఫా మార్గదర్శనము అందించుట అహ్మదియ్య సంస్థపై అల్లాహ్ తఆలా గొప్ప శుభము. వారి మార్గదర్శకమైన ఆదేశములు, సూచనలను మనము పాటించి ఒక సాటిలేని శాంతియుత సమాజమును నిర్మించవచ్చును.

"వివాహ సంబంధములు, వివాహముల గురించి ముఖ్యమైన సూచనలు" అను ఈ పుస్తకములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం, వారి ఖలీఫాల కొన్ని ఉపదేశములను అందించుచున్నాము. తద్వారా వాటిని పాటించి మనము సుఖమైన సంసార జీవితము గడపగలము. అల్లాహ్ మనందరిని ఇందుకు అనుగ్రహించుగాక!

ఈ పుస్తకమును హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్ గారు తెలుగులో అనువదించగా రివ్యూ కమిటి సభ్యులు షేక్ ఇబ్రాహీమ్ నాసిర్, ముహమ్మద్ అక్బర్ గార్లు పరిశీలించిరి. అల్లాహ్ వారికి మంచి ఫలితము నొసంగుగాక!

*నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ మర్కజియ్య*

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ

# వివాహ సంబంధములు, వివాహముల గురించి ముఖ్యమైన సూచనలు

అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఇట్లు ఉపదేశించెను.

يٰٓاَيُّهَا الَّذِيۡنَ اٰمَنُوا اتَّقُوا اللّٰهَ وَقُوۡلُوۡا قَوۡلًا سَدِيۡدًا ○

అనువాదము: ఓ విశ్వాసులారా! అల్లాహ్‌కు భయపడుము. స్పష్టమైన, సరియైన మాట మాట్లాడుచుండుము. *(అల్ అహ్‌జాబ్: 71)*

يٰٓاَيُّهَا الَّذِيۡنَ اٰمَنُوا اتَّقُوا اللّٰهَ وَلۡتَنۡظُرۡ نَفۡسٌ مَّا قَدَّمَتۡ لِغَدٍ ۚ وَاتَّقُوا اللّٰهَ ؕ اِنَّ اللّٰهَ خَبِيۡرٌۢ بِمَا تَعۡمَلُوۡنَ ○

అనువాదము: ఓ విశ్వాసులారా! అల్లాహ్‌కు భయపడుము. ప్రతి ప్రాణి రేపటి కొరకు ముందు పంపునదేమని దృష్టియందుంచుకొనవలెను. అల్లాహ్‌కు భయపడుము. నిశ్చయముగా మీరు చేయునదంతయు అల్లాహ్ బాగుగా ఎరుగును. *(అల్ హష్ర్: 19)*

ప్రియతమ నాయకులు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి.

“భార్యను ఎన్నుకొనుటలో సాధారణంగా నాలుగు విషయములు గమనించబడును. కొందరు స్త్రీ ఆస్తి పాస్తులను చూచి ఆమెతో వివాహము చేసుకొనుటకు ఆశిస్తారు. మరికొందరు స్త్రీ కుటుంబము, వంశము వలన ఆమెతో వివాహము చేసుకొనుటకు ఇష్టపడతారు. ఇంకొందరు స్త్రీ సౌందర్యమును చూచి ఎన్నుకొంటారు. మరికొందరు స్త్రీ ధర్మము,

సత్ప్రవర్తనలను చూచి ఆమెను ఎన్నుకుంటారు. కావున ఓ ముస్లిం పురుషుడా! నీవు ధార్మికురాలైన, సత్ప్రవర్తనలు గల జీవిత భాగస్వామిని ఎన్నుకొని తమ జీవితమును సాఫల్యం చేసుకొనుటకు ప్రయత్నించుము. లేనిచో నీవు ఎల్లప్పుడు బాధను ఎదుర్కొందువు."

*(బుఖారి కితాబున్నికాహ్ బాబుల్ ఇక్ఫాయి ఫిద్దీన్)*

ధర్మ పునర్నిర్మాణము, ఇస్లాం శాసనమును స్థాపించుటకు ఈ యుగంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను అల్లాహ్ తఆలా పంపెను. వారు అలైహిస్సలాం వివాహ సంబంధముల గురించి అందించిన సూచనలు, వారి తర్వాత గౌరవనీయ ఖలీఫాలు అందించు చున్న ఆదేశములు మన కొరకు మార్గదర్శక సూత్రములు. మనము మన అహ్మదియ్య సమాజమును స్వర్గమయం చేయదలచినచో ఈ విలువైన సూచనలు, ఆదేశములను పాటించుట మన కర్తవ్యము.

## జమాఅత్‌లోనే వివాహములు చేసుకోవాలను ఆదేశములు - ఇతరులతో వివాహము చేసుకోకూడదు

యువతి, యువకులు సాధ్యమైనంత వరకు అహ్మదీయులలోనే వివాహము చేసుకొనుటకు జమాఅత్ పెద్దలు ప్రయత్నించవలెను. ఈ విషయము గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం 1898 సం॥లో ఒక కరపత్రము విడుదల చేసిరి. అహ్మదీ యువతుల వివాహము అహ్మదియేతరులలో చేయకూడదని అందులో తమ జమాఅత్‌నకు హిత బోధ చేసిరి. ఒక అనుచరుడు తన కుమార్తె వివాహము తన బంధువైన అహ్మదియేతరునితో జరిపించుటకు అనుమతి కోరెను. అప్పుడు వారు తీవ్ర అసంతృప్తిని వ్యక్తపరిచిరి. వారిట్లనిరి. "ఈ జమాఅత్‌లో చేరని

వ్యక్తితో మీరు మీ కుమార్తె వివాహము జరిపించుట మన పద్ధతికి పూర్తిగా భిన్నమైనది. ఇదొక పాపము.”

ఇంకను ఇట్లనిరి.

“ఇదే మీ కొరకు పరీక్షా కాలము. ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనివ్వవలెను. అనుచరులు ధర్మము కొరకు తండ్రులు తమ కుమారులను హతమార్చిరి. మీరు ధర్మము కొరకు ఒక సోదరి అసంతృప్తిని భరించలేరా.........కనుక అహ్మదియేతర యువకునికి అమ్మాయినిచ్చి వివాహము జరిపించుట ఘోరమైన పాపము.”

*(మక్తూబాత్ హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఫజ్లుర్రహ్మాన్ గారి పేరున. ఖాదియాన్ దివి: 17.04.1907)*

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

“మౌల్వీలకు ప్రభావితులై అసూయ, ఆగ్రహము, లోభితనము, శత్రుత్వములో సంపూర్ణ దశకు చేరిన వారు పశ్చత్తాపము చెంది ఈ జమాఅత్‌లో చేరనంత వరకు వారితో మన జమాఅత్ ద్వారా క్రొత్త వివాహ సంబంధములు అసాధ్యమైనవి. ఇప్పుడీ జమాఅత్‌నకు ఏ విషయములో కూడ వారిపై ఆధారపడవలసిన అవసరం లేదు. ధనములో, ఆస్తిలో, విద్యలో, విశిష్టతలో, వంశములో, పవిత్రతలో, దైవభీతిలో ముందడుగు వేయువారు ఈ జమాఅత్‌లో చాలా మంది వున్నారు. ఇస్లామీయ సమాజానికి చెందిన ప్రతి వర్గీయులు ఈ జమాఅత్‌లో వున్నారు. మమ్ము అవిశ్వాసులనే వారితో, మన పేరు దజ్జాల్ అని నామకరణం చేయువారితో లేదా తాము స్వయముగా కాకున్నా ఇలా వ్యవహరించు వారిని పొగుడువారు, అనుసరించే వారితో మన జమాఅత్ క్రొత్తగా సంబంధము ఏర్పరచుకోవలసిన అవసరం ఏమాత్రం లేదు.

ఇటువంటి వ్యక్తులను వీడలేని వారు మన జమాఅత్‌లో ప్రవేశించుటకు అనర్హులు. పవిత్రత, సత్యము కొరకు ఒక సోదరుడు

తన సోదరున్ని, ఒక తండ్రి తన కుమారున్ని వీడనంత వరకు వారు మనలో చేరలేరు."

*(మజ్మూఅ ఇష్తిహారాత్ సంపుటి 3 పుట 50 ప్రచురణ లండన్)*

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

"అమ్మాయి వివాహము చేసుకుంటున్న లేదా ఆశించుచున్న అబ్బాయి తప్పక అహ్మదీ అయి వుండవలెనని అహ్మదియ్యా జమాఅత్‌లో లో గమనించబడును. ఎందుకనగా ఈ విషయములన్నిటి ఉద్దేశము ఒక పవిత్ర సమాజ నిర్మాణమే. సత్కార్యములను స్థాపించుట, పుణ్య సంతానమును పొందుటయే. అహ్మదీ అబ్బాయిలు అహ్మదీ అమ్మాయిలను వీడి లేదా అహ్మదీ అమ్మాయిలు అహ్మదీ అబ్బాయిలను వీడి ఇతరులతో వివాహము చేసుకున్నచో సమాజములో, వంశములో, పీడనము ఏర్పడు ప్రమాదము గలదు. నూతన సంతానము ధర్మము నుండి దూరమయ్యే ప్రమాదము గలదు. ప్రాపంచికములో సమానత్వము చూచినట్లే ధర్మములో కూడ సమానత్వము చూచుట అనివార్యము. ఇతరులతో వివాహము చేసుకొనుటకు మన యువతి, యువకులు చాలా ఆసక్తి చూపుతుంటారు. స్వతంత్ర సమాజము అయినందున ఇటువైపు ప్రత్యేక శ్రద్ధ వహించవలసిన అవసరము ఏర్పడినది. తమ ఇష్టానుసారము ఇతరులలో వివాహము చేసుకొను సమస్యలు అధికమైనందున దీని గురించి వ్యవస్థ ఆందోళన కూడ పెరిగిపోయినది."

*(ఖుత్బా జుమా 24 డిసంబర్ 2004-ఖుత్బాతె మస్రూర్ సంపుటి 2 పుట 931)*

"వివాహము చేసుకొనుట ఒక సత్కార్యము. దీని గురించి అల్లాహ్ తఆలా కూడ సూచించెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ దీని వైపు శ్రద్ధ వహించిరి. వితంతువులు వివాహము చేసుకోవాలని,

ఆమె బంధువులు అమెకు ఆటంకములు కలిగించకూడదని అల్లాహ్ తఆలా ఒక రకంగా ఆదేశించెను. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ తమ అనుచరులకు పిలుపునిచ్చేవారు, వివాహము చేసుకోవాలని ప్రేరేపించేవారు, వివాహ సంబంధములు కూడ చూపించేవారు. కాని ఈ సత్కార్యమే కొన్ని పరిస్థితులలో కొన్ని అహ్మదీయ కుటుంబములకు ఆపద కాలముగా మారును. ఇందులో జమాఅత్ వ్యవస్థ తరపున ఎలాంటి పొరపాటు వుండదు. కాని కొందరు జమాఅత్ వ్యవస్థను నిందిస్తారు. ఇదెప్పుడు జరుగుననగా ఒక వ్యక్తి తన ఇష్టానుసారము జమాఅత్‌నకు చెందని అమ్మాయి లేదా మహిళతో వివాహము చేసుకొంటాడు. కాని జమాఅత్ వ్యవస్థ రాజీ పడదని లేదా నాకు అనుమతి లభించదని భావించుకొనును. కొన్ని సందర్భాలలో జమాఅత్‌నకు చెందని అమ్మాయి తరపు బంధువులు జమాఅత్‌నకు చెందని మౌల్వీ లేదా వ్యక్తి నికాహ్ చదివించునని నిబంధన విధిస్తారు. కనుక జమాఅతేతరులతో నికాహ్ చదివించుకుంటారు. తద్వారా ఇటువంటి వ్యక్తులు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ నుండి బహిష్కరించబడుటకు అర్హులౌతారు. ఎందుకనగా హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను తిరస్కరించిన వ్యక్తి లేదా మౌల్వీ నికాహ్ చదివిస్తాడు. అనగా ఈ వివాహములో సహాయ పడిన ఇటువంటి అహ్మదీ అబ్బాయి లేదా కుటుంబము ఆచరణ రూపంలో నేను హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం బైఅత్‌ను వీడి ఈ మౌల్వీతో నికాహ్ చదివించుకొని వారి అలైహిస్సలాం తిరస్కరణ, అబద్ధీకరణనకు పాల్పడు చున్నానని ప్రకటించు నట్లగును."

"ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనిచ్చుచున్నాననే ప్రతిజ్ఞ వైపు దృష్టి సారించాలని ప్రతి అహ్మదీ సదా గుర్తుంచుకోవలెను. నేను చేసే ఒక పని వలన నా ధర్మము ప్రభావితమయ్యే అవకాశమున్నదనే

భావన ఏర్పడినప్పుడు సకల ప్రాపంచిక కోరికలు, పనుల నుండి ఒక నిజమైన అహ్మదీ ఆగిపోవలెను. ప్రతి అహ్మదీ దీనిని గుర్తించినచో, దీనిని ఆచరించడం మొదలు పెట్టినచో నిశ్చయముగా అల్లాహ్ తఆలా అనురాగ దృష్టిని పొందువారగుదురు. ఈ యుగపు ఇబ్రాహీమ్‌తో నిజమైన అనుబంధమును స్థాపించుకొను వారగుదురు. నిజమైన అనుసరణ, విధేయత వహించు వారగుదురు. శిక్షించవలసిన విషయములు నా వద్దకు వచ్చినప్పుడు శిక్షించవలసి వుండునని కూడ నేను చెప్పదలచితిని. ఎవరినైనా ఒకరిని నేను శిక్షించినప్పుడు నాకా విషయము చాలా బాధ కలిగించును."

*(ఖుత్బా జుమా 4 జూలై 2008-ఖుత్బాతె మస్రూర్ సంపుటి 6 పుట 267)*

ఈ కారణము వల్లనే వివిహ సంబంధ విషయములలో ధర్మమునకు ప్రాధాన్యతనివ్వవలెనని హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, గౌరవనీయ ఖలీఫాలు ఉపదేశించారు. అనివార్య పరిస్థితులలో వర్తమాన ఖలీఫా అనుమతితో జమాఅత్‌నకు చెందని అమ్మాయితో వివాహము కావచ్చుననే విషయము నిజమైనదే. అహ్మదీయుడు ఇటువంటి నికాహ్ చదివించినచో ఆ నికాహ్ ఆమోదించబడును. కాని పిల్లల సంస్కరణ దృష్ట్యా ఇటువంటి వివాహ సంబంధములను ప్రోత్సహించరాదు. అహ్మదియేతర లేదా ముస్లిమేతర అబ్బాయితో వివాహ సంబంధమును హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గట్టిగా నిషేధించిరి. ఎవరైనా అహ్మదీ అమ్మాయి లేదా తల్లిదండ్రులు ఇలా చేసినచో వారు అసంతృప్తికి గురవుతారు.

## క్రొత్తగా బైఅత్ చేసిన యువతి, యువకుల గురించి సూచనలు

☆ ఎవరైనా అబ్బాయి బైఅత్ చేసి జమాఅత్‌లో ప్రవేశించినచో అతన్ని

పరీక్షించుటకు అతనికి కనీసం ఒక సంవత్సరం గడువు విధించనైనది.

హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా ఆదేశమిట్లు గలదు.

"ఎవరైనా అమ్మాయి బైఅత్ చేసి అహ్మదీ అయిన తరువాత ఆమె వివాహము గురించి ఒక అహ్మదీ అబ్బాయితో వివాహ సంబంధము కుదిరినచో ఇందుకు ఎలాంటి నిర్ణీత సమయము లేదు. ఇటువంటి ప్రతి విషయము సబంధిత జమాఅత్ సదర్/అమీర్, ఇంచార్జి రిష్తా నాతా, సంబంధిత నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్/నాజిమ్ వఖ్ఫె జదీద్ నివేదిక, సిఫారసుతో మార్గదర్శనము కొరకు ఇక్కడికి పంపబడును. ఇటువంటి విషయములన్నిటిలో నికాహ్ అనుమతి ఇచ్చుట లేదా తిరస్కరించుటకు వర్తమాన ఖలీఫాకు పూర్తి అధికారము గలదు."

*(WTT-5266/18.09.2017)*

రిష్తా నాతా కమిటి కెనడాతో జరిగిన మీటింగులో సయ్యద్నా హుజూరె అన్వర్ ఇట్లనిరి.

"ఒక అహ్మదీ అమ్మాయి జమాఅత్‌నకు చెందని అహ్మదియేతర లేదా ముస్లిమేతర అబ్బాయితో వివాహము చేసుకొనుటకు అనుమతి లేదు." ఇంకను ఇట్లనిరి. "జమాఅత్ కంటే బయట వివాహము చేసుకున్న అబ్బాయిలు బహిష్కరణకు గురయ్యే కారణమేమనగా వారు అహ్మదియేతర మౌల్వీ లేదా ఖాజీతో నికాహ్ చదివించుకుంటారు."

*(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 28 సెప్టెంబర్ 2012-4 అక్టోబర్ 2012)*

## కౌన్సెలింగ్ (సలహాల వేదిక)

వివాహ సంబంధము కుదుర్చుకునే ముందు అమ్మాయి, అబ్బాయి, వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించుట ఎంతో అవసరమని హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ సూచించిరి. రిష్తా నాతా కమిటి కెనడాతో

జరిగిన మీటింగులో సయ్యద్నా హుజూరె అన్వర్ ఇట్లనిరి.

"తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఎంతో అవసరము. తల్లిదండ్రులను విడిగా ఆహ్వానించండి. వారికి కూడ కౌన్సెలింగ్ నిర్వహించండి. హుజూర్ ఇట్లనిరి. కొందరు తల్లులు చదువుకున్నవారుంటారు. కొందరు చదువుకోని వారుంటారు. ఇరువురి ఆలోచనలు భిన్నముగా వుండును. వారి ఆలోచనలు, అభిప్రాయము మేరకు వారికి కౌన్సెలింగ్ నిర్వహించవలెను."

"కౌన్సెలింగ్ సమయములో వారికీ విషయములు తెలుపవలెను. వివాహ ఉద్ధేశమేమిటి? దీని గురించి ధార్మిక బోధన ఏమి తెలుపుచున్నది. మీ అభిప్రాయమేమిటి? మీరెక్కడి నుండి వచ్చినారు, మీరు ఏ వంశమునకు చెందినవారు, మీ పెద్దలు ఎలాంటి త్యాగములు సమర్పించినారు, అనంతరం అల్లాహ్ తఆలా వారిని తన శుభములతో ఏ విధముగా అనుగ్రహించెనో చెప్పవలెను. ఇప్పుడు మీరు ప్రాపంచికము వైపు వెళ్లకండి. అల్లాహ్ తఆలా అనుగ్రహములు, బహుమానములకు కృతజ్ఞతగా మీరు ధర్మమును పాటించగలరు. తమ వంశపు సత్కార్యములు, వంశపు గౌరవమును కొనసాగించగరు. అసలు విషయము పుణ్యము, ధర్మము. దీనిని పాటించవలెనని సయ్యద్నా హుజూరె అన్వర్ సూచించిరి."

కౌన్సెలింగ్ గురించి సయ్యద్నా హుజూరె అన్వర్ అయ్యద హుల్లాహు తఆలా పుస్తకము ఇంతకు ముందు ముద్రించబడెను. నజారత్ ఇస్లాహ్ వ ఇర్షాద్ మర్కజియ్య నుండి ఆ పుస్తకమును పొందవచ్చును.

## ముఖ్యమైన సూచనలు

నికాహ్ పత్రమును పూరించే సమయమున ఈ క్రింది సూచనలను తప్పక పాటించవలెను.

✯ అమ్మాయి వలీ (సంరక్షకుని)గా ఆమె స్వంత తండ్రి వుండును. నికాహ్ పత్రముపై వలీ సంతకము తప్పనిసరి.

☆ తండ్రి మరణించినచో వరుసగా తాత (తండ్రి తరపున), స్వంత సోదరుడు, మారు సోదరుడు, చిన్నాన మొదలగు సమీప బంధువులు అస్బాత్ (తండ్రి తరపు బంధువుల)లోని యువకుడు, బుద్ధిమంతులలోని ఒకరు వలీ కావచ్చును. తండ్రి తరపు బంధువులలో ఎవరు వలీగా లేకున్నచో లేదా అమ్మాయి వారిని నియమించుకొనుటకు ఇష్టపడనిచో ఈ సమస్య కేంద్రమునకు పంపవలెను. అనంతరం సయ్యద్నా హుజూరె అన్వర్ ఆమోదముతో ఆమె కొరకు వలీ నియమించబడును. వలీ గురించి ఏదైనా సమస్య ఎదురైనచో అది హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అనుమతితోనే పరిష్కరించబడును. ఇందుకు అమ్మాయి ద్వారా అధికారికంగా నజారత్ ఇస్లాహ్ వ ఇర్షాద్ మర్కజియ్య ఖాదియాన్‌నకు స్థానిక సదర్/అమీర్ మాధ్యముతో వినతి పత్రము పంపవలెను. కేంద్రము అనుమతించనిదే స్వంతంగా ఎవరిని వలీగా నియమించరాదు. ఏ వ్యక్తి వలీగా నియమించ బడెనో అతడు వలీగా అర్హత కలిగి వున్నాడా అని సమస్త గౌ॥ అమీర్లు/సదర్లు/ముబల్లిఘీన్లు/ముఅల్లిమీన్లు తమ బాధ్యతగా పరిశీలించగలరు.

☆ నికాహ్ సందర్భమున వలీ స్వయముగా ఉపస్థితుడు కాని పక్షములో అతడు తనకు బదులు మరొకరిని వకీల్‌గా నియమించుకో వచ్చును. కాని నికాహ్ పత్రములో వలీ అని వ్రాసి వున్న చోట వలియే సంతకము చేయవలెను. వకీల్ అని వ్రాసి వున్న చోట విడిగా పూరించబడును.

☆ ఏదేని కారణముచే వరుడు స్వయముగా తన నికాహ్ సందర్భమున ఉపస్థితుడు కాలేక పోయినచో తాను కూడ మరొకరిని వకీలుగా నియమించు కోవచ్చును. ఇందకు కూడ వకీల్ అని వ్రాసి వున్న చోట విడిగా పూరించబడును.

☆ భారత దేశ చట్టముల ప్రకారము వివాహము కొరకు అబ్బాయి వయసు 21 సం॥లు అమ్మాయి వయసు 18 సం॥లు తప్పనిసరి.

☆ హక్ మెహర్ (కన్యా శుల్కము) గురించి హజ్రత్ ముస్లిమ్ మౌవూద్

రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి.

"ఆరు నెలల నుండి ఒక సంవత్సర ఆదాయమును నేను మెహర్ కొరకు విధించినాను. అనగా మెహర్ గురించి ఎవరైనా నాతో సలహా అడిగినచో ఆరు నెలల నుండి ఒక సంవత్సర ఆదాయమును మెహర్ కొరకు వ్రాయించమని నేను సలహా ఇస్తాను."

*(అల్ ఫజల్ : 12 డిసంబర్ 1940)*

హక్ మెహెర్ భర్త తప్పక చెల్లించవలెను. దానిపై భార్యకు సర్వ హక్కులు గలవను విషయము స్పష్టముగా తెలుపబడుచున్నది.

☆ అమ్మాయి, అబ్బాయి ఏ ఏ జమాఅత్‌నకు చెందినవారో ఆ జమాఅత్ సదర్/అమీర్ ఆ అమ్మాయి/అబ్బాయి అహ్మదీ అని ధృవీకరించుచు నికాహ్ పత్రముపై తమ ముద్రతో పాటు సంతకము చేయుట తప్పనిసరి.

☆ అమ్మాయి లేదా అబ్బాయి లేదా ఇరువురు విదేశములో నివసించుచున్నచో నికాహ్ పత్రముపై జాతీయ సదర్/అమీర్ జమాఅత్ ధృవీకరణ, ముద్రతో పాటు సంతకము చేయుట అనివార్యము. వకాలత్ తామీల్ తన్ఫీజ్ లండన్‌చే ఆమోదము పొందిన తరువాతనే కేంద్రమైన ఖాదియాన్‌లో లేదా భారత దేశములోని ఏదేని జమాఅత్‌లో నికాహ్ ప్రకటనకు అనుమతి లభించును. ఇందుకు ఖాదియాన్ నుండి ముద్రించబడిన పత్రమును వినియోగించుట అనివార్యము. నికాహ్ ప్రకటన కంటే కనీసం రెండు వారాల ముందు ధృవీకరించిన నికాహ్ పత్రమును జమ చేయుట తప్పనిసరి. నికాహ్ ప్రటకన కొరకు నికాహ్ అసలు పత్రము పంపుట కూడ తథ్యము. నికాహ్ పత్ర నకలు పంపినచో నజారత్ ఇస్లాహ్ వ ఇర్షాద్ మర్కజియ్య ఎలాంటి చర్యలు చేపట్టదు.

☆ అమ్మాయి రెండవ వివాహము అయినచో నికాహ్ పత్రముతో పాటు ధృవీకరించిన విడాకుల పత్రము (తలాక్ లేదా ఖుల) జతపరచుట

అనివార్యము.

☆ నికాహ్ ప్రకటన తరువాత ఒక నెల లోపు నికాహ్ పత్రము కేంద్రమునకు పంపి రిజిస్టరు చేయించుకొనుట అనివార్యము. నికాహ్ పత్రము రిజిస్టరు అయిన తరువాత ఒక పత్రము అబ్బాయికి రెండవ పత్రము అమ్మాయికి పంపబడును. మూడవ పత్రము కార్యాలయములో రికార్డు కొరకు భద్రపరచబడును.

☆ ప్రభుత్వ కార్యాలయములలో తమ వివాహ సాక్ష్యము లేదా విడాకుల (ఖుల లేదా తలాక్) పత్రము చూపించవలసిన అవసరము కొందరికి ఏర్పడును. ఇందుకు వినతి చేయబడిన వారికి ఆంగ్లములో వివాహ సర్టిఫికేట్/విడాకుల పత్రము రిష్తా నాతా విభాగముచే జారీ చేయబడును.

☆ జిల్లా జమాఅతులలో అల్లాహ్ తఆలా కృపానుసారము వివాహ సంబంధముల జిల్లా కార్యదర్శులున్నారు. (ఏదేని జమాఅత్‌లో కార్యదర్శులు లేకున్నచో గౌ॥ జిల్లా అమీర్లు సముచితమైన ఒక వ్యక్తిని సూచించి కేంద్రము నుండి ఆమోదము పొందలగరు.)

☆ తమ జిల్లాలోని జమాఅతులలో వివాహ వయసునకు చేరిన అబ్బాయిలు, అమ్మాయిల వివరములు కేంద్రము నుండి పంపిన పత్రములో పూరించి కేంద్రమునకు పంపుట, స్థానిక జమాఅత్‌లలో కూడ వివాహ సంబంధముల గురించి సమస్యలలో కేంద్ర సూచనల మేరకు జమాఅత్ సభ్యులకు సహకరించుట, మార్గదర్శనము చేయుట జిల్లా కార్యదర్శుల బాధ్యత.

వివాహ సంబంధము కుదుర్చుకొనుట గురించి సయ్యద్నా హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. “పదవిదారులు, మురబ్బీల మధ్య సమన్వయముండవలెను. ఇరు పక్షముల వారు అహ్మదీయులైనచో మురబ్బి వివాహ సంబంధము కుదిర్చినచో

ఎలాంటి దర్యాప్తు అసవరం లేదు. అహ్మదీ కానిచో లేదా క్రొత్తగా అహ్మదీ అయినచో ఇస్లాహ్ వ ఇర్షాద్ కార్యదర్శి, అమీర్ జమాఅత్ ధృవీకరించిన తరువాతనే వివాహ సంబంధము ఏర్పడును లేదా నికాహ్ ప్రకటించబడును."

*(WTT-53/04-11-2015)*

## నికాహ్ ఫారమ్ (వివాహ పత్రమును) జాగ్రత్తగా పూరించగలరు

☆ ప్రతి నికాహ్ పత్రముతో జతపరచబడిన సూచనల పుటలను నికాహ్ పత్రము పూరించే ముందు విపులముగా చదవవలెను. అందులో వ్రాసిన సూచనల ప్రకారము పత్రమును పూరించవలెను.

☆ అబ్బాయి, అమ్మాయి పేరు వ్రాసేటప్పుడు పూర్తి వివరములు (పేరు/తండ్రి పేరు/పుట్టిన తేది/వయసు మొదలగు విషయములు) బర్త్ సర్టిఫికేట్ ప్రకారము పూరించవలెను. పేరును తప్పకుండా సరియైన అక్షరాలతో వ్రాయవలెను. ఈ వివరములన్నియు ఆధార్ కార్డు లేదా బర్త్ సర్టిఫికేట్ ప్రకారముండవలెను.

☆ పుట్టిన తేదీ వ్రాసేటప్పుడు ప్రభుత్వ పత్రములను అనుసరించ వలెను. ఏ పత్రమును ఆధారముగా చేసుకొని మీరు ప్రభుత్వ పత్రములన్నిటిని సిద్ధము చేసుకున్నారో దాని ప్రకారమే నికాహ్ పత్రముల లో పుట్టిన తేదీ వ్రాయవలెను.

☆ వ్రాత స్పష్టముగా అందముగా వుండవలెను. నల్ల రంగు శిరా కలముతో పత్రమును పూరించవలెను. దిద్దకూడదు. పత్రములో వ్రాసిన వివరములు స్పష్టముగా వుండవలెను. అనుమానాస్పదంగా కొట్టివేతలు వుండకూడదు. ఇటువంటి పొరపాట్లు దొర్లినచో నికాహ్ ప్రకటన కంటే ముందే మరో క్రొత్త నికాహ్ పత్రమును పూరించుట ఉత్తమము.

# ఇతర ముఖ్యమైన విషయములు

## వివాహము సందర్భమున

## దురాచారములను పాటించరాదు

నేడు ముస్లిమేతరుల, అహ్మదియేతరులచే వివాహ సందర్భమున చేయబడే అనేక దురాచారములు ఏర్పడినవి. సమాజం మొత్తం ఇందులో ఘోరంగా చిక్కుకున్నది. అహ్మదియేతరులలో అధికులు ఇస్లామేతర ఆచారములను పాటించుచున్నారు. అహ్మదీయులమైన మనందరము ఈ దురాచారములన్నిటి నుండి దూరముండవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, వారి ఉత్తరాధికారులు మనపై గొప్ప ఉపకారము చేయుచు మనకు ఇస్లాం నిజమైన బోధనలు అందించారు. సమాజములో ఏర్పడిన దురాచారములన్నిటి నుండి దూరముండవలెనని మనకు సూచించిరి. మనము నేడు నిజమైన ఇస్లామీ బోధనలను ఆచరించుచు ఆయా దురాచారముల నుండి దూరముండనిచో అనేక ఇబ్బందులను ఎదుర్కొనవలసి వచ్చును.

వివాహ సందర్భమున జరుగుచున్న అనవసర ఆచారముల నుండి దూరముండుట ప్రతి అహ్మదీయుని కర్తవ్యము. ఇంతటితో ఆగక తమ సమాజములో కూడ సంస్కరణకు నాంది పలుకవలెను. ఉదా॥

1. గోరింటాకు ఆచారము
2. వివాహ సందర్భమున నటులు, గాయకులను ఏర్పాటు చేయుట.
3. విందుకు వృథా ఖర్చు చేయుట
4. కట్న కానుకలను ప్రదర్శించుట.
5. స్త్రీల ముసుగు కొరకు తగిన ఏర్పాట్లు చేయకపోవడం.
6. సమీప బంధువులు కాని స్త్రీల చిత్రీకరణ మొదలగునట్టివి.

## గోరింటాకు ఆచారము

హ౹జ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ ఇట్లనిరి.

"మైదాకు ఒక అనవసర ఆచారము. దీనికి కూడ వివాహముతో సమానముగా ప్రాధాన్యతనిచ్చుచున్నారు. ఇందుకు విందులు ఇస్తారు, కార్డులు ముద్రిస్తారు, వేదికలను అలంకరిస్తారు. ఇంత వరకు ఆగక చాలా రోజుల వరకు విందులు చేసుకుంటారు. ఇవి వివాహము కంటే ముందే మొదలగును. కొన్ని సార్లు కొన్ని వారాల క్రితమే మొదలగును. ప్రతి రోజు క్రొత్త వేదిక అలంకరించబడును. ఇవన్ని దురాచారములు. ఆర్థికంగా వెనుకబడిన వారిని కూడ ఇవి ఆవహించుకొన్నవి....ఇప్పుడు కొందరు అహ్మదీయుల గృహములలో కూడ ఈ వృథా, పనికిమాలిన ఆచారములు అధిక ఉత్సాహముతో జరగుచున్నవి..........ఈ వృథా, పనికిమాలిన ఆచారములను పాటించక, వీటిని పూర్తిగా వీడగలరని ఇప్పుడు నేను చాలా స్పష్టముగా తెలుపుచున్నాను."

*(ఖుత్బా జుమా 15 జనవరి 2010)*

## వివాహ సందర్భమున వృత్తిపరమైన గాయకులు, నటులను ఏర్పాటు చేయుట

"మన దేశములలో కొన్ని సార్లు వివాహము సందర్భమున ఎంత అశ్లీల పాటలు పెట్టుతారనగా, వాటిని విని సిగ్గు వచ్చుచుండును. ఎంతటి పనికిమాలిన, అనవసర, అశ్లీల పదాలు వాడుతారనగా వారెలా వింటారో అర్థము కాదు....ఇంకా డ్యాన్స్ చేస్తారు, నృత్యము చేయబడును. అమ్మాయి గృహములో అలంకరణలు ఏర్పాటు చేయబడును లేదా వివాహము తరువాత అమ్మాయిని వివాహము చేసుకొని అబ్బాయి ఇంటికి తీసుకొని

వచ్చినప్పుడు కొన్ని సార్లు పనికిమాలిన మ్యూజిక్ లేదా పాటలు పెట్టి నృత్యము చేస్తుంటారు. వివాహమునకు వచ్చిన సమీప బంధువులు ఇందులో పాల్గొంటారు. ఇందుకు ఎట్టి పరిస్థితిలోను అనుమతించరాదు."

*(ఖుత్బా జుమా 25 నవంబర్ 2005)*

## జాతి

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"వేరే జాతికి అమ్మాయినిచ్చుటను ఇష్టపడక పోవడమే కాక వేరే జాతి నుండి అమ్మాయిని వివాహమాడడం కూడ ఇష్టపడని ఒక దురాచారము మన జాతిలో గలదు. ఇది పూర్తిగా అహంకారము, గర్వమునకు చెందినది. ఇది ఇస్లాం శాసన ఆదేశములకు విరుద్ధమైనది. మానవులందరు అల్లాహ్ తఆలా దాసులే. వివాహ సంబంధములలో చూడవలసిన విషయమేమనగా వివాహము చేసుకోదలచిన వారు సత్య స్వభావికులు, పుణ్యులు, ఆపదలో చిక్కుకునే ఏదేని ఇబ్బందిలో వున్నాడా అని చూడవలెను. ఇస్లాంలో జాతులకు ఎలాంటి ప్రాధాన్యత లేదని గుర్తుంచుకోవలెను. ధర్మము, పుణ్యమునకు మాత్రమే ప్రాధాన్యత గలదు. అందుకే అల్లాహ్ తఆలా ఇట్లనెను.

إِنَّ أَكْرَمَكُمْ عِنْدَ اللّٰهِ أَتْقٰكُمْ (అల్ హుజురాత్:14)

అనగా నిస్సందేహంగా అల్లాహ్ దృష్టిలో మీలో నుండి అందరికంటే ఎక్కువ నిష్ఠాపరుడే, అందరికంటే ఎక్కువ గౌరవనీయుడు."

*(అల్ హకమ్ 10 జూలై 1902 పుట 6-8,*

*ఫిఖ్‌హుల్ మసీహ్ పుట 386)*

వివాహము చేసుకొను సమయములో జాతుల విషయమును పట్టించుకోకుండా, నిష్ఠాపరతనే సదా గుర్తుంచుకోవాలని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పై ఆదేశముతో స్పష్టమగుచున్నది.

# అందము - సత్ప్రవర్తనలు

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యద హుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఫ్రాన్స్‌లోని ప్యారిస్‌లో ఇట్లు ఉపదేశించిరి.

“అమ్మాయి పుణ్యస్తురాలే, మంచిదే, సత్ప్రవర్తనలు కలిగి వున్నది, చదువుకున్నది, జమాఅత్ సేవలలో కూడ పాల్గొంటున్నది, కాని అంత అందంగా లేదు, ఎత్తు చూడదగ్గట్టు లేదు, కనుక మంది వచ్చి చూస్తారు వెళ్లిపోతారు అనే ఫిర్యాదులు కూడ ఇప్పుడు చాలా ఎక్కువే అందుచున్నవి.

దీని గురించి ఇంతకు ముందు కూడ నేనొకసారి సూచించాను. అందము, ఎత్తు అనే విషయములు చిత్రము ద్వారా లేదా అడిగి తెలుసు కోవచ్చును. కనుక ఇంటికి వెళ్లి చూడడం, వారిని ఇబ్బందికి గురి చేయవలసిన అవసరమేమున్నది. అందుకే ఈ విషయములకు ప్రాధాన్యత ఇవ్వకూడదని అల్లాహ్ తఆలా ఆదేశము గలదు. తమ భావి తరాలను చక్కదిద్దాలనే ఉద్దేశమున్నచో ధార్మికతను చూడండని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించిరి. అమ్మాయిల ధార్మికతను చూచినచో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దుఆలకు కూడ వారసులగుదురు. తమ సంతానము కూడ ధార్మికతను పాటించుచున్నట్లు చూడవచ్చును.

బలిదానమిచ్చుటకు మేక పోతును పరిశీలించినట్లు కొందరు వివాహ సంబంధము కొరకు అమ్మాయిని క్షుణ్ణంగా పరిశీలిస్తారు. వివాహము ఒక ఒప్పందము. ఒక పక్షము వారిచ్చు త్యాగము కాదు. ఇద్దరు పరస్పరం ఇచ్చే త్యాగమును వివాహమంటారు.

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఉపదేశించినారని హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమర్ ఉల్లేఖించిరి. ప్రపంచము జీవితమునకు ఉపయోగపడు ఒక సామాగ్రి. పుణ్య స్త్రీ కంటే గొప్ప జీవిత సామాగ్రి మరొకటి కాజాలదు. *(ఇబ్నె మాజ-అబ్వాబున్నికాహ్ బాబ్ అఫ్జలున్నిసా)*

ప్రతి దానిని ప్రాపంచిక కోణములో పరిశీలించేవారు పుణ్య స్త్రీ కంటే గొప్ప జీవిత సామాగ్రి మరొకటి కాజాలదని తెలుపు ఈ హదీసును గుర్తుంచుకోవలెను. పుణ్య స్త్రీ మీ గృహమును ఉత్తమ రీతిలో చక్కదిద్దును. మీ సంతానమును కూడ గొప్పగా తీర్చి దిద్దును. ఫలితముగా మీరు ప్రాపంచిక, ధార్మిక మేలును పొందువారగుదురు."

*(ఖుత్బా జుమా 24 డిసంబర్ 2004–*
*ఖుత్బాతె మస్రూర్ సంపుటి 2 పుట 932–933)*

## విందు - వృథా ఖర్చులు

వివాహములో నిర్వహించు వివిధ వేడుకల గురించి సయ్యద్నా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె రహిమహుల్లాహ్ 11 ఫిబ్రవరి 1994 తేదీన ఎమ్.టి.ఏ.లో ఒక కార్యక్రమము "బాత్ చీత్" లో మరియు ఖుత్బా జుమా 13 మే 1994లో వివాహ సందర్భమున ఆతిథి మర్యాదల గురించి తమ అభిప్రాయములను వ్యక్తపరచిరి. "సంతోషకర సమయములో అతిథులకు విందు ఏర్పాటు చేయుట ఒక సాధారణ సున్నత్‌ను అనుసరించుటయే. వివాహము సందర్భమున ఆనందము వ్యక్తపరచుట, అతిథులకు మర్యాదలు సపర్యలు చేయుట ఈ సందర్భమునకు తగినదే. కాని ఈ సందర్భమున అల్లాహ్ తఆలా ఆదేశము كُلُوْا وَاشْرَبُوْا وَلَا تُسْرِفُوْا (అల్ ఆరాఫ్: 32) అనగా తినుము, త్రాగుము, కాని హద్దులు మీరకుమును గుర్తుంచుకోవలెను. వృథా ఖర్చుల నుండి పూర్తిగా దూరముండవలెను."

ఇంకను ఇట్లనిరి.

"ఏదేని వేడుకలో దురాచారములను పాటించినందుకే అధికంగా వృథా ఖర్చులు అగుచుండును. ఇందుకు ఇస్లాం అనుమతించదు. సమాజములో ప్రవేశించిన దురాచారముల నుండి పూర్తిగా దూరముండ వలెను. ఉదా॥ పాటలు పాడుట, నృత్యము చేయుట, సినిమా పాటలు

వినుట మొదలగునవి.

వివాహముల సందర్భమున అతి పనికిమాలిన పనులు చేసే ధనికులు మన జమాఅత్‌లో చాలా మంది వున్నారు. వాటిని చూసి ద్వేషము కలుగును. వారిని చూచి కనికరము కలుగును. ఏ పనికిమాలిన విషయముల నుండి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనలను బయటికి తీసి, కాంతిలోకి తీసుకొచ్చినారో ఆ విషయములను చేయుటకు అహమహమికతో పరుగెత్తుచున్నారు....కొన్ని ధన ఖర్చులను లాభమునకు కాక నష్టమునకు కారణమగునని పవిత్ర ఖుర్ఆన్ సూచించెను. వృథా ఖర్చులు చేయువారు షైతాన్ సోదరులని తెలిపెను. ఎందుకనగా వారు తమ ఆహారమును నాశనము చేయుచున్నారు. వారు ఏ విధముగా వివాహములు జరుపుకుంటున్నారో తద్వారా వారు అహ్మదియ్యత్ నుండి దూరమైనారని వారి నడవడిక తెలుపుచున్నది....కనుక వారికి సాదాతనమును బోధించుట, సానుభూతితో నచ్చచెప్పుట మనందరి కర్తవ్యము. మన పాత్ర చాలా గొప్పది. కనుక సాదాతనము, అనివార్య ఖర్చులు మాత్రమే చేయుచు అనందము జరుపుకొనవలెను."

ఇంకను ఇట్లనిరి. "మనము అధిక ఖర్చులు చేసే స్థోమత కలిగి వున్నచో ఇతరుల అమ్మాయిల వివాహములలో ఖర్చు చేయాలనే భావన మన సమాజములో ఏర్పడవలెను....అందుకే ధనికులు తమ ప్రతి వివాహ సందర్భమున ఒక భాగము అనగా పదవ శాతం నిరుపేద అమ్మాయిల వివాహముల కొరకు ఖర్చు చేయాలని గుప్తముగా జమాఅత్‌నకు అందించవలెను. వారి వివాహముల సందర్భమున తమ పరిస్థితులను బట్టి తగిన రీతిలో విందు ఏర్పాటు చేయవలెను. తద్వారా పరస్పరం ప్రేమానురాగములు పెరుగును. ధనికులు పేదల మధ్య గల వ్యత్యాస్యము వలన ద్వేషములు పెరిగే బదులు ఆప్యాయత పెరుగును. ఒకరు మరొకరి హృదయములను ఆకర్షించుటకు కారణమగును."

## దత్త పుత్రుని గురించి సూచనలు

దత్తత పుత్రుని (ముతబన్నా) గురించి సూచించిన ఈ క్రింది మార్గదర్శకాలను తప్పక పాటించవలెను. అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఇట్లు ఉపదేశించెను.

وَمَا جَعَلَ اَدْعِيَآءَكُمْ اَبْنَآءَكُمْ (అల్ అహ్‌జాబ్:5)

అనగా అతడు (అల్లాహ్) మీ దత్త పుత్రులను మీ కుమారులుగా నిర్ణయించలేదు.

అల్లాహ్ తఆలా ఆదేశముతో దత్త పుత్రులు స్వంత పుత్రులుగా పరిగణించబడరాదని స్పష్టమగుచున్నది. కనుక నికాహ్ పత్రమును పూరించే సమయమున నిజమైన తండ్రి పేరునే వ్రాయాలను విషయమును ప్రత్యేకంగా దృష్టియందుంచుకోవలెను.

దత్తత తీసుకున్న తండ్రి పేరునే నికాహ్ పత్రములో వ్రాసి రిజిస్టరు చేయాలని కొందరు వ్యక్తులు పట్టుబడతారు. కాని ఇది శాసనపరంగా ఆమోదయోగ్యము కాదు. కనుక దత్తత తీసుకునే వ్యక్తులు ఆయా పిల్లల నిజమైన తండ్రి పేరునే సమస్త ప్రభుత్వ, ప్రభుత్వేతర దస్తావేజులలో వ్రాయించవలెను. తద్వారా వారికి వివిధ సందర్భములలో ఇబ్బందిని ఎదుర్కోవలసిన అవసరముండదు.

## వితంతువుల వివాహము

సయ్యద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"వితంతువుల వివాహ ఆదేశము కూడ కన్యల వివాహ ఆదేశము వంటిదే. కొన్ని జాతులు వితంతువుల వివాహమును అగౌరవముగా భావించును. ఈ దురాచారము విస్తృతంగా వ్యాపించినది. అందుకే వితంతువు వివాహము గురించి విడిగా ఆదేశమివ్వబడెను. ప్రతి వితంతువు వివాహము జరిపించాలని దీని భావము కాదు. వివాహ యోగ్యము గల

లేదా వివాహము అనివార్యమైన వితంతువుల వివాహము మాత్రమే జరిపించవలెను."

*(మల్ఫూజాత్ సంపుటి 5 పుట 320)*

పైన తెలుపబడిన సూచనల ఆధారముగా వివాహ సంబంధముల గురించి జమాఅత్ నియమ నిబంధనలు, పద్ధతులను పాటించగలరు. జమాఅత్ హెూదాదారులు కర్తవ్యముగా భావించుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బోధనలను తెలుపవలెను. అయినప్పటికి ఎవరైనా వీటిని పాటించనిచో ఆయా సమాచారము తక్షణమే కేంద్రమునకు అందించవలెను. ఇటువంటి వివాహములలో ఎట్టి పరిస్థితులలో పాల్గొన కూడదు. అహ్మదీ అబ్బాయిలు, అమ్మాయిలు అహ్మదీయులలోనే వివాహము చేసుకొనుటకు మనము ప్రయత్నించవలెను. తద్వారా ఈ కాలపు అవతారుని బైఅత్ (అహ్మదియ్య జమాఅత్‌లో ప్రవేశించు సమయమున చేయు ప్రతిజ్ఞ) చేసిన ఫలితముగా లభించే శుభములను మన భావి తరాలు పొందవచ్చును.